మంచినీళ్ల కోసం పెద్దఎత్తున ఖాళీ బిందెలతో నిరసన

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలంలో కూరాకుల వీధి. నాయి బ్రాహ్మణ వీధి. జాలర వీధి లా నుంచి కొంతమంది మహిళలు గత ఐదు నెలల నుంచి త్రాగడానికి మంచినీరు కరువైందని కనీసం మనిషికి ఒక బిందె నీరైనా రావడంలేదని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం కు మహిళలు పెద్ద ఎత్తున బిందెలతో నిరాశ వ్యక్తపరిచారు. ముఖ్యంగా వాడుకులకు నీళ్ల కోసం వాళ్ళనో వీళ్లను బ్రతిమలాడి నీళ్లు పట్టుకుంటున్నాం కానీ త్రాగడానికి కూడా మంచినీళ్ల కోసం ఎదురుచూద్దాం ఎంతో బాధగా ఉందని ఆవేదన చెందారు. పోనీ ఏటికెళ్లి నీళ్లు తెచ్చుకుందాం అంటే గడ్డలు వాగులు రావడంతో అక్కడి నుంచి కూడా వెళ్లి నీళ్లు తేవడానికి చాలా ఇబ్బందిగా ఉందని అన్నారు మరి కొంతమంది మహిళలు నాయుడు వీధి కూరాకుల వీధి వచ్చే కొళాయిలో కలవట్లు పనిచేసేటప్పుడు పైపులైను పోవడంతో మంచినీళ్ల కొళాయి లో డ్రైనేజ్ కలుసుకోవడంతో త్రాగడానికి కూడా ఉపయోగపడట్లేదని తెలిపారు ఆర్డబ్ల్యూఎస్ డీఈవీఎంకర్ రెడ్డి కి ఆవేదన తెలిపారు ఆయన స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తామని మహిళలకు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎన్ సూర్యనారాయణ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విలాస్ మరియు మహిళలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ప్రతిపాదనలు

విశాలాంధ-పార్వతీపురం : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 విద్యా సంవత్సరానికి సంబందించి ప్రతిపాదనలు పంపించాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యం మినహా ఇతర యాజమాన్య సంస్థల క్రింద పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 పురస్కారాలకు ప్రతిపాదనలు కోరుతున్నామని తెలిపారు. కనీసం 10 సంవత్సరాలు ప్రభుత్వ ఉపాధ్యాయ సేవలు పూర్తి చేసి ఉండాలని చెప్పారు. అర్హతల మేరకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రకటించడం జరుగుతుందని వివరించారు. ప్రతిపాదనలను ఈనెల 26లోగా ఉప విద్యాశాఖాధికారి లేదా మండల విద్యాశాఖాదికారి కార్యాలయానికి అందజేయాలని ఆయన కోరారు.

స్వచ్ఛాంధ్ర ఉద్దేశ్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లావ్యాప్తంగా నాల్గవ శనివారం జరగనున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ పార్వతీపురం కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె ఛాంబరునుంచి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ నిర్వహణ, అవార్డులపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రతీనెలా ఒకనినాదంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని, ఈనెల వర్షాకాలంలో పరిశుభ్రత అనేనినాదంతో ముందుకువెళ్ళనున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా ప్రతీగ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఈకార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించాలని, కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతీ గృహం, పరిసరాలు, బహిరంగ ప్రదేశాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని అన్నారు. అలాగే మురుగునీటి కాలువలను, మరుగుదొడ్లను పరిశుభ్రం చేయడం, చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. భోజనానికి ముందు, తదుపరి చేతులను పరిశుభ్రం చేసుకోవడం, గృహాలు మరియు చుట్టు ప్రక్కల గృహాల్లో ఎటువంటి చెత్త లేకుండా పరిశుభ్రతగా ఉండేలా చేయించడం, ఇంట్లో ఉన్నవారికి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున, రోగాలకు తావులేకుండా పరిశుభ్ర వాతావరణం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులకు సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేయాలని, నీటి పరీక్షలు జరిపి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని బాగా నిర్వహించిన వారికి జిల్లా, రాష్ట్రస్థాయిలో అవార్డులను ప్రకటించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు చెప్పారు. స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వామ్యమైన ప్రతీ విభాగానికి అవార్డులు ఉంటాయని, ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలు, సూచనలకు అనుగుణంగా అవార్డుల కొరకు ప్రతిపాదనలు పంపాలని ఆమె కోరారు. అవార్డులకు ఎంపికైన శాఖలకు, అధికారులకు అక్టోబర్ 2న బహుమతి ప్రధానం ఉంటుందని వివరించారు. ఈసమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజకుమార్, ఐసీడిఎస్ పీడీ టి. కనకదుర్గ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.రాబర్ట్ పాల్, ఎంపీడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు, పరిశ్రమల శాఖాధికారులు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుమోటోగా కుల ధ్రువపత్రాలను తహసీల్దార్ పరిశీలన

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండల, పట్టణ పరిధిలో పలు అభ్యంతరాల నేపథ్యంలో పెండింగ్లో ఉన్న కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ సుమోటోగా క్షేత్రస్థాయిలో చేపడుతున్నామని ఇందుకు సంబంధించి శుక్రవారం మండలంలోని సంఘం వలస పంచాయతీ, ఎంఆర్ నగరం గ్రామాల్లో పరిశీలించినట్లు తాసిల్దార్ సురేష్ వెల్లడించారు. మొత్తం 16, 228 కుల ధ్రువీకరణ పత్రాలు అభ్యంతరాలు ఉన్నట్లు ఉన్నతాధికారుల నుంచి నివేదిక వచ్చిందని ఇందులో ప్రధానంగా కుల జనన భర్తల పేర్లు తదితర తప్పులతో ఉండడంతో వాటిని సవరించి సుమోటోగా వాటిని పరిష్కరిస్తున్నమని వివరించారు ఇందులో ఇప్పటివరకు 750 పూర్తి చేశామని మిగిలినవన్నీ కూడా ఆయా విఆర్వోలు సమక్షంలో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా విద్యార్థులతో పాటు డ్వాక్రా మహిళలు ఇతరులు అధికంగా ఉన్నారని వారందరి సమక్షంలో పంచాయతీ స్థాయిలోనే ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామన్నారు .తదుపరి దర్యాప్తును క్షేత్రస్థాయిలో వీఆర్వో, ఆర్ ఐ ,ఎమ్మార్వో ద్వారా జరుగుతుందని అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే సబ్ కలెక్టర్ సూచన మేరకు కుల ధ్రువీకరణ జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈపర్యటనలో పలువురు బాధితులతో మాట్లాడి వాస్తవాలను వివరించారు.

గుండె సంబంధిత సమస్యలకు ఉచిత వైద్య శిబిరం

- 18 ఏళ్లలోపు బాలలు సద్వినియోగం చేసుకోవాలి - డిఎంహెచ్ఓ & పిఓ ఆర్.బి.ఎస్.కె అధికారి

విశాలాంధ్ర-బెలగాం : పిల్లలో పుట్టుక, ఎదుగుదల లోపాలు సకాలంలో గుర్తించి, చికిత్స అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ఎన్.హెచ్.ఎం & ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాంలో బాగంగా పార్వతీపురం జిల్లా ఆసుపత్రి దరిలో ఉన్న డిఇఐసి కేంద్రంలో పుట్టుక నుండి 18 ఏళ్ల వరకు ఉన్న బాలలకు సి.హెచ్.డి, గుండె సంబంధిత సమస్యలకు విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రి నుండి పిల్లల కార్డియాలజిస్ట్ డా. అశోక్ రాజు వైద్య బృందం వైద్యారోగ్యశాఖ సూచనల మేరకు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని గుండె సంబంధిత సమస్యలున్న పిల్లలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కోరారు. పరీక్షలో అవసరమైన వారికి 2డి-ఇఖో కూడా ఉచితంగా నిర్వహిస్తారన్నారు. అనువంశకంగా, జన్యుపరంగా, ఇతర కారణాలచే గాని పిల్లల్లో ఆరోగ్య సమస్యలు, పుట్టుక, ఎదుగుదల లోపాలు, వ్యాధులు సంభవించవచ్చని వాటిని సకాలంలో గుర్తించి తగు చికిత్స అందించడంతో సమస్యను దాదాపుగా సరి చేయవచ్చని తెలిపారు. ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న అంగన్వాడీ, స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ లో ఆరోగ్య సమస్యలు, లోపాలు, వైకల్యాలు (4డి లు), వ్యాధులు పిల్లల్లో సత్వరమే గుర్తించి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆర్.బి.ఎస్.కె వాహనం ద్వారా డిఇఐసి కేంద్రానికి చేర్చాలన్నారు. సమావేశంలో డిఇఐసి పిల్లల వైద్య నిపుణులు డా. ఎల్. భరత్ చంద్ర పాల్గొన్నారు.

తవ్వకాల అనుమతులు పూర్తిగా రద్దు చేయాలి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలం ములగ గ్రామాల ప్రాంతంలో గల బడిదేవరమ్మ కొండ మైనింగ్ తవ్వకాలకు ఇచ్చిన అన్ని రకాల అనుమతులను రద్దు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ కొండ మైనింగ్ చేయడం వల్ల పర్యావరణానికి, తాగునీరు కు ముప్పు పొంచి ఉందని అన్నారు. వ్యవసాయ పంట పొలాలు నాశనం అవుతుందని వివరించారు. పాలకులు, అధికారులు మైనింగ్ యాజమాన్యంకు సహకరించడం వల్లే తవ్వకాలు అడ్డగోలుగా జరుగుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రజా దర్బార్ నిర్వహణ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం నాడు క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ఎంపీడీఓ సందర్శన

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళలకు ఇస్తున్న టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ శుక్రవారం సందర్శించారు. శిక్షణ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు, నేర్చుకుంటున్న మహిళలు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేను పకడ్బందీగా చేయాలి

డిప్యూటీ ఎంపీడీఓ హరిప్రసాద్

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వామిత్వ సర్వే సకాలంలో పకడ్బందీగా చేయాలని మండల డిప్యూటీ ఎంపీడీవో హరిప్రసాద్ తెలిపారు శుక్రవారం ఆయన చినమేరంగి పంచాయతీలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా సంబంధిత గ్రామ మ్యాప్ ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సర్వే రెవెన్యూ అధికారులు చేసినట్లుగానే గ్రామకంఠాల్లో ఉన్న ఇళ్లను పంచాయతీలు సర్వే చేస్తాయన్నారు ఈ గ్రామకంఠ భూముల్లో ఉన్న ఇళ్ల కొలతలు తీసుకుని వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేస్తామని ఆయన చెప్పారు కాగా లబ్ధిదారునికి వారి ఇంటికి సర్వే కు వస్తామన్నప్పుడు ఇంటికి వచ్చి కొలతలు తీసినప్పుడు ఆన్లైన్లో పొందుపరిచిన తర్వాత ఒకసారి నోటీసులు ఇస్తామని అన్నారు ఏవైనా కొలతలలో గాని భూ సమస్య ఉన్నా గానీ పంచాయతీ కార్యదర్శి కి అర్జీ పెట్టుకుంటే దానిని రీ సర్వే డీటీకి అందించి సమస్య పరిష్కారం అయిన తర్వాత వారికి ప్రాపర్టీ కార్డు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు మండలంలో మొదటి విడతగా 25 గ్రామాలను ఎంపిక చేసి ఇచ్చారన్నారు ఈ ప్రక్రియ మూడు నెలల్లో ఈ గ్రామాల్లో స్వామిత్వ సర్వే పూర్తి చేయాల్సి ఉందని ఆయన చెప్పారు ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి మండలంలో ఉన్న అన్ని గ్రామ కంఠ భూములలో ఇల్ల సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని ఆయన చెప్పారు ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి డి రవికుమార్ ఇన్చార్జి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉన్నారు.

మావోయిస్టు సభ్యురాలు లొంగుబాటు

విశాలాంధ్ర-ఎటపాక : మన్యంలో మావోయిస్టు సభ్యురాలు ఒకరు శుక్రవారం అదనపు ఎస్పీ, రంపచోడవరం ఓఎస్ జగదీష్ అడహళ్లి ఎదుట ఎటపాక పోలీస్ స్టేషన్లో లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎటపాక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లొంగిపోయిన మావోయిస్టు దళసభ్యురాలి వివరాలను ఓఎస్డీవెల్లడించారు. ఆంధ్రా సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ రాష్ట్రం, సుకుమా జిల్లా, గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొరమాంగు గ్రామస్తురాలు గ్రామ పంచాయతీలోని జబ్బగట్ట గ్రామానికి చెందిన సీపీఐ మడకం ఇడిమే ఓఎస్ ఎదుట లొంగి పోయాడు. మడకం ఇడిమే 21సంవత్సరాల వయస్సులో మావోయిస్టు నాయకుల ప్రసంగాలకు ఆకర్షించబడి మావోయిస్టు పార్టీ 2023లో చేరిందని తెలిపారు. దళ సభ్యుడిగా చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ సెప్టెంబర్ నెల 2023 సంత్సరంలో దళ సభ్యురాలుగా కొనసాగి పదోన్నతి పొందిందన్నారు. ఈమె కిష్టారం ఏరియా ఏపీలో పనిచేసింది. ఈమే అనేక నేర సంఘటనల్లో పాల్గొన్నదని పేర్కొన్నారు. ఈమె దూలోడ్ ఈవోఎఫ్ వద్ద భద్రత దళాలు, మావోయిస్ట్‌ల మధ్య జరిగిన ఈవోఎఫ్‌లో ఆమె పాల్గొందన్నారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులారా అడవులలో ఉండి సాధించేది ఏమిలేదని జనజీవన స్రవంతిలోకి కలిసి ప్రశాంత జీవనం సాగించాలని రంపచోడవరం ఓఎస్డీ జగదీష్ అడహళ్ళి మావోయిస్టులకు పిలుపునిచ్చారు. మావోయిస్ట్ పార్టీని వదిలి జనజీవన స్ర సేవంతిలో కలిసెందుకు లొంగిపోయిన మడకం ఇడిమేకు పారితోషకం ఇవ్వడంతో పాటు వారు ప్రశాంతమైన జీవితాన్ని గడిపెందకు వసతులు కల్పిస్తా మని ఓఎస్ జగదీష్ అడహళ్ళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సీఐ కన్నపురాజు, జి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ... ఇద్దరి మృతి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని సొవ్వా రోడ్డుకు ఆనుకుని కొరోంజి గుడ మలుపులో బైకులు ఢీకొన్నాయి. స్థానికులు తెలిపిన వివరాలు. స్లోవ్వా నుంచి అరకు వైపూ వస్తున్న ద్విచక్ర వాహనంతోపాటు అరకు నుంచి సొవ్వాకు వెళ న్న బైకు మలుపులో బలంగా ఢీ కొన్నాయి. గాయాలపాలై కొట్టుమిట్టాడుతున్న యువకులను స్థానికులు సహర్యాలు చేసి ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో మాలింగవలస గ్రామానికి చెందిన పాటి యోగేంద్ర(24) అనే గిరి యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, ఒడిశా రాష్ట్రానికి చెందిన పూజరి ముకుందు (25) అనే గిరి యువకుడి అంబులెన్స్లో విశాఖ కేజీహెచ్కు తరలిస్తుండగా ఎస్.కోట సమీపంలోని మార్గ మధ్యలో మృతి చెందారు. మృతదేహాన్ని ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లవకుశ అనే యువకుడు గాయాలతో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్సను పొందుతున్నారు. ఈ సంఘటనపై స్థానిక ఎస్సై పాపినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రూ. 78 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఐటిడిపి ఇన్చార్జ్ వి.మహేంద్ర, లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి, ఎంపీటీసీ నాగమణి.

విశాలాంధ్ర-చింతపల్లి : 78 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని ఐ టీడీపీ ఇంచార్జ్ వి మహేంద్ర అన్నారు. లమ్మసింగి పంచాయతీలోని చిట్టంగరువు గ్రామానికి ప్రధాన రహదారి (ఎన్‌హెచ్-516ఇ) నుంచి 35 లక్షల రూపాయలు నిధులతో సుమారు 1.5 కిలోమీటర్ల తారు రోడ్డు, జలజీవన్ మిషన్ పనులను స్థానిక సర్పంచ్ కొర్ర శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి, మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు కిముడు లక్ష్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు బోనంగి సోమలింగం పడాల్, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, పీసా అధ్యక్షులు శివరామకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి పార్వతి, పీసా కమిటీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటనాగరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గిరిబాబు, జిల్లా విద్యార్థి యువజన విభాగం అధ్యక్షులు లోచలి వర ప్రసాద్, కార్యకర్తలు కుడుముల లోవరాజు, చంటి, పంచాయతీ వార్డు సభ్యుడు శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏఎస్‌డిఎస్ సంస్థ ద్వారా టార్పాలిన్‌లు, దోమ తెరలు పంపిణీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండలం శ్రీరామగిరి గ్రామంలో గోదావరి వరద ముంపుకు గురైన గ్రామస్తులకు కలెక్టర్ దినేష్‌కుమార్, సబ్ కలెక్టర్ & పిఓ శుభం నోఖ్వాల్ స్థానిక తహసీల్దార్ సైసరస్వతి, జడ్పీటిసి వాళ్ల రంగా రెడ్డి చేతుల మీదుగా 40కుటుంబాలకు ఏఎస్‌డిఎస్ సంస్థ డైరెక్టర్ గాంధీబాబు టార్పాలిన్స్, దోమతెరలు దుప్పట్లు వరద ముంపు బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఉత్తీర్ణత శాతం సున్నాపై ఎమ్మెల్యే ఆగ్రహం

- దుంబ్రిగుడ కేజీబీవీని అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం సందర్శన
- నాణ్యమైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : దుంబ్రిగుడ కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం సున్నా రావడంతో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రం కేజీబీవీ పాఠశాలలో ఎమ్మెల్యే మత్స్య లింగం శుక్రవారం సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మెనుపై అడగక విద్యార్థులు తికమ అవ్వడంతో తిన్న మెనూ చెప్పేందుకు ఎందుకు ఆలోచిస్తున్నారని విద్యార్థులకు ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టికను తనిఖీ చేసి, ఇంటర్ విద్యార్థినిలతో మాట్లాడిసమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ కూడా 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం సున్నా రావడంపై అసంతృప్తిగా ఉందని చెప్పారు. ఉన్నత స్థాయికి ఎదగాలన్న విద్యపై దృష్టి సారించాలని విద్యార్థులకు చెప్పారు. తల్లితండ్రుల ఆశయాలు, ఉపాధ్యాయులు చేసిన శ్రమకు తగ్గ ఫలితం రావాలంటే ప్రతి ఒక్కరు విద్యపై దృష్టి పెట్టి సతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు కష్టపడాలని చెప్పారు. విద్యార్థులపై తల్లితండ్రుల తర్వాత ఉపాధ్యాయులకె బాధ్యతఉంటుందని చెప్పారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో సన్నిహితంగా ఉండి ఎటువంటి సమస్యలు వచ్చిన, వ్యక్తిగత సమస్యలు ఉన్న ఉపాధ్యాయులకు చెప్పాలనిచెప్పారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించడంతో పాటు అప్పుడప్పుడు విద్యార్థులకు ఏ ఏ సమస్యలు ఉన్నాయని దానిపై అడిగి తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉపాధ్యాయులకు ఉందని చెప్పారు. ప్రతి విద్యార్థి ఒక్క విద్యపై మాత్రమే దృష్టి పెట్టాలని, చెడు ఆలోచనలకు దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉండాలని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలు అన్నింటిలోనూ ఉత్సాహంగా ముందుండాలని చెప్పారు. ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి విద్య బోధించినప్పుడు దానికి ఫలితం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదవాలని చెప్పారు. తల్లితండ్రుల ఆశలతోపాటు ఉపాధ్యాయుల గౌరవాన్ని కూడా విద్యార్థులు కాపాడేందుకు ఉన్నత చదువులు చదవాలన్నారు. తల్లితండ్రుల ఆశలు ఆవిరి అవ్వకుండా, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్క విద్యార్థిని చదువుపై దృష్టి సారించి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలనిచెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు పరశురాం, మండల వైస్ ఎంపీపీ ఆనందరావు, స్థానిక సర్పంచ్ వెంకట్రావు, గుంటసీమ సర్పంచ్ నాగేశ్వరరావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు హరి, వైసిపి మండల నాయకులు విజయదశమి, శంకర్, కృష్ణ, భవిత తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలుకు పాత్రికేయుల బృందం పరామర్శ

విశాలాంధ్ర-అరకులోయ : గత కొద్దికాలం అనారోగ్యంతో బాధపడుతూ వైద్యుల సలహా మేరకు బెంజిపురంలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధికార ప్రతినిధి శెట్టి అప్పాలు పరామర్శించిన పాత్రికేయుల బృందం పరామర్శించారు. ఈ సందర్భంగా శెట్టి అప్పాలు వారి సతీమణి వైఎస్ఆర్‌సీపీ అల్లూరి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ ఎంపిపి, అరకు నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కె.అరుణ కుమారితో అప్పాలు ఆరోగ్య సంబంధిత విషయాలను పాత్రికేయులు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని త్వరగా కోలుకోవాలని కోరారు.పాత్రికేయ ప్రతినిధులు దురియ ప్రశాంత్ కుమార్, ఓలేసి సంజీవరావు, టి.భీమన్న, కె.హరిబాబు, పైడిరాజు, కె.సింహాద్రి, ఎస్.రాంబాబు. బి.త్రినాథ్. భీమన్న, ఎస్.సన్యాసి, రహీం వెంకీ తదితరులు పాల్గొని పరామర్శించారు.

అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించాలి

పిజిఆర్ఎస్‌కు 119 అర్జీలు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : వినతుల పరిష్కారానికి వేగవంతం చేయాలి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ అన్నారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతులు వెల్లువెత్తాయి. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కె.పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన తాగునీటి, రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, అటవీ హక్కు పత్రాలు, రోడ్డు విస్తర్ణలో దుకాణాలు నష్టపోయి దుకాణాలకు ప్రత్యామ్నాయంగా భూములు కేటాయింపుపై ఫిర్యాదులు అర్జీదారుల నుండి 119 వినతులు స్వీకరించారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అర్జిదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు.

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కొర్రా ప్రమీలా(16) గత శుక్రవారం నుంచి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు. ఎవరికైనా బాలిక వివరాలు తెలిస్తే పోలీస్ స్టేషన్ నెంబరు 9440904234కు సమాచారం ఇవ్వాలన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వి.ఆర్.పురం మండలంలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా వి.ఆర్.పురం మండలంలో శుక్రవారం కలెక్టర్ దినేష్‌కుమార్ చింతూరు ఐటిడిఏ పిఓ శుభం నొక్వాల్‌తో కలిసి మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. వరద పరిస్థితిని సమీక్షించారు. ముంపు గ్రామాలలో సందర్శనలో భాగంగా శ్రీరామగిరి, తోటపల్లి గ్రామాలలో పర్యటించి పునరావాస కేంద్రాలలో భాధితులతో మాట్లాడి వారికి అవసరం అయిన నిత్యావసర సరుకులు, రగ్గులు పంపిణి చేయడం జరిగింది. అనంతరం నాటు పడవలపై ముంపు ప్రాంతాలను సందర్శించడం జరిగింది. వీరితోపాటుగా ఎస్‌డిసి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.ఇమ్మానుయేల్, జెడ్పీటిసి వాళ్ల రంగారెడ్డి ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ ఫుట్ బాల్ టీమ్‌కు కె.కోడిసింగి గిరిజన విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం లక్కవరపేట పంచాయతీకి చెందిన కే కోడిసింగి గ్రామ విద్యార్థి గదుతురి మంజిత్ నేషనల్ ఫుట్బాల్ టీముకు సెలెక్ట్ అయ్యారు. కే.కోడిసింగి గ్రామానికి చెందిన గదుతూరి చంటిబాబు, గదుతూరి విజయలక్ష్మిల కుమారుడు మంజిత్ లయోలా పబ్లిక్ స్కూల్ నల్లపాడు గుంటూరు వద్ద 9వ తరగతి చదువుతున్నాడు. ఉత్తరప్రదేశ్ నోయిడా స్టేడియంలో ఆగస్టు 20 నుండి 22వ తేదీ వరకు జరుగుతున్న నేషనల్ ఫుట్బాల్ టీముకు సెలెక్ట్ అయిన విద్యార్థి ఫుట్బాల్ క్రీడలో రాణిస్తున్నారు. అందుకుగాను స్కూల్ యాజమాన్యం, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు విద్యార్థిని అభినందిస్తున్నారు.

సూరంపేటలో రైతులతో సమావేశం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని సూరంపేట గ్రామపంచాయతీలో వరి పంటలో వస్తున్న తెగుళ్లపై మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ శుక్రవారం నాడు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెగుళ్ల రావడానికి కారణాలను వివరించి వాటిని నివారణకు చేపట్టాల్సిన క్రిమి సంహారక మందులకు వచ్చి వివరించారు. వ్యవసాయ అధికారులు ఇచ్చే సూచనలను రైతులు ఆచరించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతో కలిసి సినిమా వీక్షించిన మండల టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సీతానగరం : ఎర్రజెండా సినిమాలుతీసే నిర్మాత, దర్శకుడు, హీరో ఆర్ నారాయణమూర్తి తీసిన యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమాను శుక్రవారం పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రతో కలిసి వీక్షించినట్లు టిడిపి నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడులు తెలిపారు. ఇప్పటి రోజుల్లో మంచి కథనం ఉన్న సినిమాను చూడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు మండలంలోని పలువురు టీడీపీ నాయకులు సినిమాను చూసేందుకు వచ్చారని తెలిపారు.

రేపటివలసలో స్వమిత్వ సర్వే

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని తామరకంటి గ్రామపంచాయతీలోని ఆవాస గ్రామం రేపటవలసలో స్వమిత్వ సర్వే నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారి, సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి దగ్గరుండి గ్రామంలోని అన్ని అంశాలను పరిశీలిస్తూ ఇళ్లను సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో స్వమిత్వ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏపిటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-అనంతగిరి : మండలం దముకు మండల పరిషత్ ప్రాథమిక ఆవరణలో 21/08/2025న డి.సన్యాసిరావు ఏపిటిఫ్ కార్యదర్శి అధ్యక్షతన, ఎయస్ఆర్ కార్యదర్శి ధనుర్జయ్, ఎన్నికల పరిశీలకులు కె.కొండమ్మ ఆధ్వర్యంలో అనంతగిరి మండల కమిటీ ఎన్నికలు జరిగాయి. గౌరవ అధ్యక్షుడుగా వి.తిరుపతిరావు, అధ్యక్షులుగా ఎల్బి మంజునాథ్ ప్రధాన కార్యదర్శిగా అల్లంగి అద్దు, ఉపాధ్యక్షులు జె అప్పారావు, ప్రధాన శ్యామ్‌సుందర్, మోర్దన. భాను, ఓ.అనిత. **కార్యదర్శులు :** పి మహదేవ్, జనము రామ్, కే.వీ.పద్మావతి, ఎస్. నాగరత్నం, **జిల్లా కౌన్సిలర్స్:** దుంబరి అప్పలకొండ, జాకేర్ సత్యాన్న నారాయణ, ప్రధాని లీలావతి, దుద్దు ప్రవీణ్ కుమార్, **ఆడిట్ కమిటీ:** జి.రవి, బి. రామ్‌కుమార్, **కార్యవర్గ సభ్యులు:** పి.శివరాం, మంగమ్మ, కె.జ్ఞానేశ్వరరావు, కె.పద్మకుమారి, ఉమశ్రీ, కళావతి, శ్రీనివాసరావు, మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మి వ్రతం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : మండలం నెల్లి మెట్ల గ్రామంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం జరిగింది. ఈ కార్యక్రమం దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, బిజెపి మండలాధ్యక్షులు తాము సూరిబాబు ఆధ్వర్యంలో 30 మంది మహిళలతో శాస్త్రోక్తంగా సామూహిక వరలక్ష్మి వ్రత పూజను నిర్వహించారు. పూజలో పాల్గొన్న ప్రతి మహిళలకు ట్రస్ట్ అందించిన, చీరలు వెండితో చేసిన రూపులు అందజేశారు. ఈ సందర్భంగా తాము సూరిబాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు మేము గంగులమ్మ, నూకలమ్మ, చెను కొత్త వంటి పండుగలను చేసే వాళ్ళమని, దానధర్మ ట్రస్ట్ ధ్యారా ఇప్పుడు శాస్త్రోక్త పూజ విధానాలు అలవాటు చెసుకొంటున్నామని, మహిళలు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోరగా రామకృష్ణ, ఈక వెంకటేష్, ఈక శ్రీరామ్ కుమార్,మిరియాల బాబురావు, తాము రాము, తాము మనోహర్ బాబు, సూర్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానంతో కల్వర్టు గండి పూడ్చివేత

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయితీ పెంటలగెడ్డ కొత్తూరు ప్రధాన రహదారి మధ్యలో ఉన్న కల్వర్టు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 5 కిలోమీటర్లు దూరంలో ఉన్న దారకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళడానికి గాని నిత్యావసర వస్తువులు తెచ్చుకోవడానికి వర్షం పడితే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులకు తెలియపర్చినా ఎటువంటి ఉపయోగం లేకపోవడంతో శ్రమదానంతో గ్రామస్తులందరు కల్వర్టును పూడ్చివేత చేపట్టినట్టు గ్రామస్తులు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు కల్వర్టు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

పట్టణ సిఐ మురళీధర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలు ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి అని పట్టణం సిఐ మురళీధర్ అన్నారు.దరఖాస్తు ఫారంలో దరఖాస్తుదారుని పేరు, ఈ మెయల్ అడ్రస్, చిరునామ, అసోసియేషన్ పేరు ,గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న స్థలం, చిరునామా, వివరాలు ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి, సదరు ఉత్సవాలు నిర్వహించే స్థలం వస్తున్నది అన్న విషయాలను గణేష్ విగ్రహం ఎత్తు, గణేష్ మండపం ఎత్తు వివరాలను పూర్తి చేయాలన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, నిమజ్జనం నిర్వహించే తేదీ, సమయం, నిమజ్జనంలో ఉపయోగించే వాహన వివరాలను నమోదు చేయాలన్నారు. వివరాలను నమోదు చేసిన తర్వాత దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకి వెళ్తుందన్నారు. ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మండపం ఏర్పాటుచేయు ప్రదేశంను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించి మండపాలు ఏర్పాటు, నియమాలకు అనుగుణంగా ఉన్నట్లు అయితే మీ సేవలో చలానా కట్టి గణేష్ ఉత్సవ్. నెట్ లో ఫోన్ నెంబర్ ఎంటర్ చేసినట్లయితే అనుమతులు మంజూరుచేస్తూ నిరభ్యంతర పత్రం పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ అవుతుందన్నారు. డౌన్లోడ్ చేసుకున్న నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఎన్వోసీ మరియు పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ ను లామినేషన్ చేసి ఉత్సవ మండపంలో తనిఖీలు చేపట్టినందుకు వచ్చే అధికారులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

హుకుంపేట : వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో మండపాల ఏర్పాటుకు సంబంధించి ఆన్లైన్ ద్వారా అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వినాయక మండపాల అనుమతుల కోసం వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తు చేసిన అనంత రం, సంబంధిత పోలీస్ అధికారులు మండప స్థలాన్ని పరిశీలించి, క్యూఆర్ కోడ్ తో కూడిన ఎన్వోస (నిరభ్యం తరపత్రం)ను జారీ చేస్తారని ఆయన వివరించారు. మండపాలను రోడ్డు మధ్యలో కాకుండా, ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా, రోడ్ల పక్కన ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మండపాల వద్ద 24 గంటలు అందుబాటులో ఉండే వాలంటీర్లను నియమించాలని, అగ్ని ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ఘట నలు జరగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సమస్యాత్మక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎన్వోసీ మంజూరుకు పోలీస్ శాఖ ఎటువంటి రుసు ములు వసూలు చేయదు అని స్పష్టం చేశారు. వినాయ క చవితిని ఇతర మతస్తులకు ఇబ్బంది కలగ కుండా, సమన్వయంతో జరుపు కోవాలని, మండపాల నిర్వహ ణలో కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వినాయక ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిం చడం నిషేధించబ డిందని, ఇటువం టి కార్యక్రమాలు నిర్వహించినవారికి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వలిసెల పంట సాగులో రైతులు మెలకువలు పాటించాలి

- వలిసెల విత్తనాల నుంచి ఆకాశ పందిరి విత్తనాలను వేరుచేయడం ద్వారా సత్ఫలితాలు

- ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడిఆర్ డాక్టర్ అప్పలస్వామి

విశాలాంధ్ర-చింతపల్లి : వలిసెల పంట సాగులో మెలకువలు, ఆకాశ పందిరి వల్ల వలిసెల పంటకు కలిగే నష్టం పై రైతులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏ డి ఆర్ డాక్టర్ అప్పలస్వామి అన్నారు. గిరిజన ఉపప్రణాళిక (2025-26) లో భాగంగా వలిశెలలో ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలపై జీకే వీధి మండలంలోని దుచ్చెర్లపాలెం, ఏబులం, అసరాడ గ్రామాల రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వలిశెల పంట సాగులో మెళకువలు, ఆకాశ పందిరి వల్ల కలిగే నష్టం పై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. వలిశెల విత్తనాల నుండి ఆకాశ పందిరి విత్తనాలను ఏ విధంగా వేరు చేయాలో రైతులకు సూచించారు. తేనెటీగల యొక్క ప్రాధాన్యత ను వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బయ్యపు రెడ్డి మాట్లాడుతూ వలిశెల ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల లక్ష్యం, పాటించవలసిన నియమాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, జీవన ఎరువుల ఉపయోగాలను వివరించారు. ఈ సందర్భంగా రైతులకు వలిశెల విత్తనాలు, జీవన ఎరువులు, వానపాములు ఎరువు పంపిణీ చేశారు. రైతులకు ఆకాశ పందిరి విత్తనాలను వలశెల విత్తనాల నుండి జల్లెడ పద్ధతి ద్వారా వేరు చేయటం మరియు ఉప్పు ద్రావణం ద్వారా వేరు చేయటం చూపించారు. ద్రవ జీవన ఎరువులు ఏ విధముగా వాడాలో ప్రదర్శించి చూపించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్ వెంకటేష్ బాబు, సందీప్ నాయక్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

యూనివర్శిటీ పేపర్ లీక్ చిత్రాన్ని వీక్షించిన ఎమ్మెల్యే

- విద్యారంగానికి దోహదపడుతుంది

- నాయకులకు కార్యకర్తలకు స్వయంగా సినిమా టికెట్లు కొనుగోలు చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : నమ్మిన సిద్ధాంతాలను అనుగుణంగా నేటి సమాజానికి ముఖ్యంగా విద్యారంగానికి దోహదపడే విధంగా చలనచిత్రాన్ని తీయడం అందరూ హర్షించదగ్గ విషయమని ప్రతి ఒక్క విద్యార్థి యూనివర్సిటీ పేపర్ లీకేజ్ చిత్రాన్ని తప్పనిసరిగా వీక్షించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు. విలక్షణ నటుడు, మనందరికీ తెలిసిన వ్యక్తి ప్రముఖ సినీ దర్శకులు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి ఇటీవల రూపొందించి విడుదలైన యూనివర్సిటీ పేపర్ లీకేజ్ చిత్రాన్ని నాయకులు కార్యకర్తలు కూటమి నేతలతో కలిసి స్వయంగా శుక్రవారం తిలకించారు. రాజకీయంగా ఎంతో బిజీబిజీగా ఉంటూ ప్రజాసేవలో ప్రజా సమస్యల పరిష్కారంలో నిమగ్నమైనప్పటికీ తాను అభిమానించిన కథానాయకుడు నారాయణమూర్తి పై ఉన్న మక్కువతో ఎమ్మెల్యే స్థానిక టీబీర్ థియేటర్లో సినిమాను చూశారు. ఎమ్మెల్యే విజయచంద్ర స్వయంగా బుకింగ్ లోకి వెళ్లి తమతోపాటు తనతో వచ్చిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తన సొంత డబ్బులతో టిక్కెట్లు తీసుకొని వీక్షించారు. సమాజానికి ఏదో ఒక మంచి సందేశం ఇచ్చేందుకే వివిధ రకాల కోణాల్లో విభిన్నమైన కథలతో సినిమాలు తీస్తున్నారన్నారు. సినీరంగం ద్వారా తను నమ్మిన సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేస్తున్నారన్నారు. నారాయణమూర్తి తీసిన సినిమాలను తాను చిన్నప్పటి నుంచి చూస్తూ ఉన్నానని, ఒరేయ్ రిక్షా, ఎర్రసైన్యం వంటి తదితర చిత్రాలు బాల్యంలో నన్ను ఎంతో ఆకట్టుకున్నాయని అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇటీవల పార్వతీపురంలో నారాయణ మూర్తి పర్యటించినప్పుడు స్వయంగా తనను కలిసి అనేక విషయాలు చర్చించుకున్నామని తెలిపారు.యూనివర్సిటీలో జరుగుతున్న దోపిడీలు, ప్రస్తుత సమాజంలో ఉన్న మన గ్రామీణ ప్రాంతాలలో అంతరించిపోతున్న భాష సంస్కృతిని తెలియజేసే విధంగా ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా సూచించిందని అన్నారు. పార్టీకి అతీతంగా ఆయనపై ఉన్న అభిమానంతో ఈ సినిమాను నేను వీక్షించానని, ప్రతి ఒక్కరు ఈ సినిమాను ఆదరించాలని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, రౌతు వేణుగోపాల్ నాయుడు, బోను చంద్రమౌళి, గుంట్రెడ్డి రవికుమార్, టిడిపి కౌన్సిల్ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలగించిన వికలాంగుల పెన్షన్లు పునరుద్ధరణ చేయాలి

కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్‌బాబు డిమాండ్

విశాలాంధ్ర-కొయ్యూరు : నిబంధనలు పేరుతో వికలాంగుల పెన్షన్లు అర్ధాంతరంగా తొలగించడం అన్యాయమని ఎంపీపీ బడుగు రమేష్ బాబు అన్నారు. శుక్రవారం కొయ్యూరు మండల కేంద్రంలో విలేకరులతో రమేష్‌బాబు మాట్లాడుతూ మంచి ప్రభుత్వం అని ఊదర కొట్టుతున్న కూటమి ప్రభుత్వం 200 రూపాయల నుండి నేటి వరకు పెన్షన్ లబ్ధిపొందుతున్న లబ్ధిదారులను నేడు అకారణంగా తొలగించడంతో వారందరూ దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడు తున్నారన్నారు. 100శాతం వికలాంగురాలై కొయ్యూరు గ్రామానికి చెందిన జరీనా బేగం మంచాన పడి ఉన్నప్పటికీ పెన్షన్లు రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారని తెలిపారు. అలాగే తిరిగి పెన్షన్ కోసం దరఖాస్తు మండల కేంద్రంలో చేసుకోవాలని అధికారులు ప్రకటించినప్పటికీ ఏ విధంగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలో తెలియని అమాయక గిరిజన ప్రజలు ఉన్నారని అన్నారు అలాంటివారు. మండల కేంద్రానికి వచ్చి పెన్షన్లు పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకోవాలంటే కనీసం 150 కిలోమీటర్లు దూరం వ్యయప్రయాసులతో ప్రయాణించి రావాల్సి వస్తుందన్నారు పెన్షన్ల విషయంలో సమాచారం అందించే సచివాలయ సిబ్బంది సొంత మండలంలో విధులు నిర్వహించరాదని నిబంధనను ప్రభుత్వము విధించడంతో. సుమారు 15 మంది వరకు ఇతర మండలాలకు వెళ్లారని తిరిగి ఎంతమంది విధుల్లో చేరారు తెలియని పరిస్థితి నెలకొంద న్నారు. అదేవిధంగా భర్త చనిపోయిన మహిళలకు ఇచ్చే పెన్షన్లలో కూడా నిర్నిత సమయం గడువు విధించడంతో ఐదారేళ్ళుగా భర్తలు చనిపోయి పెన్షన్లు రాక అనేకమంది మహిళలు ఇబ్బందులుకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయనప్పటికీ ఉన్న వాటిని తొలగిస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మానవత్వంతో పునరాలోచన చేసి తొలగించిన వికలాంగుల పెన్షన్లు అన్నింటిని కొనసాగించాలని ఎంపీపీ రమేష్ బాబు డిమాండ్ చేశారు.

పెట్రోల్ బంకు కార్మికులు పనిభారంతో అవస్థలు

- పాడేరు ఐటిడిఎ పెట్రోల్ బంకులో 10 మంది వుండాల్సి పోయి 6గురె..?

- వెట్టిచాకిరితో సతమతం...?

- పట్టించుకోని సంబంధిత అధికారులు

విశాలాంధ్ర-పాడేరు : ఐటిడిఎ ఆధ్వర్యంలో కొన్ని మండలాల్లో పెట్రోల్ బంకులు నడుపుతున్నారు. బంకులకు అనుగుణంగా, వ్యాపారానికి అనుగుణంగా పెట్రోల్ పంప్ బాయ్స్ ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత అయ్యా బంకు మేనేజర్లదే ముఖ్యంగా నెలకు కోటి రూపాయలు వ్యాపారం దాటే బంకులో 10 మంది కచ్చితంగా పంప్ బాయ్స్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉన్నపటికీ పాడేరు ఐటిడిఎ ఆధ్వర్యంలో చింతపవీదిలో ఏర్పాటు చేసి నడిపిస్తున్న బంకులో 10 మంది వుండాల్సి పోయి 6 గురె పనిచేస్తున్నారు. వీళ్ళకు పని భారం పడుతుందని ఎన్ని పర్యాయాలు మేనేజర్‌కి చెప్పిన స్పందించక పోవడం కాకుండా దురుసుగా వ్యహరిస్తునట్లు సమాచారం. వాస్తవానికి సిఫ్ట్ ద్యూటీ ఉండాలి కాని ఇక్కడ అదేమి లేదుకుండా ఏక ధాటిగా ద్యూటీలు వుంటుందని విలేకర్ల ముందు కొంతమంది ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితిలో కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందనీ, బ్రతుకు తెరువు కోసం కష్టమైన చేయాల్సి వస్తుందని కన్నీటి పర్యంతమయ్యారు. ఎక్కువ మాట్లాడితే వెళ్లిపోయినట్లు సమాచారం. అంటే వేదింపులు కూడా లేకపోలేదని భావించాల్సి వస్తుందని కార్మిక సంఘం నేతలు ఆరోపిస్తున్నారు.పనిభారం ఎక్కు కావడం వల్ల ఇప్పటికే చాలామంది ద్యూటీ లు వదిలేశారని కొంతమంది గుర్తు చేశారు. సరి చేయాల్సిన అధికార్లే నిర్లస్య ధోరణికి తెర తీయడం వెనక అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు...? ఇప్పటికైనా ఐటిడిఎ ఆధ్వర్యంలో నడుస్తున పెట్రోల్ బంకులో 10 మంది అవకాశం కల్పించి సిఫ్ట్ ద్యూటీ లు వేసి పనిభారం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘం నేతలు డిమాండ్ చేస్తున్నారు. చర్యలు తీసుకొంటారో..? లేదో..? వేచి చూడాల్సిందే...?

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-అడ్డతీగల : గిరిజన ప్రాంతం నుండి విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్ ఆకాంక్షించారు. శుక్రవారం ఆమె మండలంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలను ఆకస్మికంగా పర్యవేక్షించారు. తదుపరి ఆమె పాఠశాలల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరు కావాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. భోజన సదుపాయాలు, వంటశాల గదులను పరిశీలించి నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు అందించాలన్నారు. ఎలాంటి చిన్నపాటి అనారోగ్యం వచ్చినా వెంటనే వైద్యం చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల కొరత విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తేగా, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, విద్యుత్ కొరత సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఏకరూప దుస్తులు ధరించాలని సూచించారు.

అంటిపేటలో ఉపాధిహామీ అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అంటిపేట గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంపై శ్రామికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సూచనలు మేరకు సామాజికతనికి డైరెక్టర్ జి.శ్రీకాంత్ పర్యవేక్షణలో సామాజిక తనిఖీ బృందం అవగాహన కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. గ్రామ కోపరేటివ్ చైర్మన్ భాస్కరరావు నాయుడు మాట్లాడుతూ ఈపథకాన్ని అందరూ ఉపయోగించుకొని జీవనోపాధిని మెరుగు పరుచు కావాలని తెలిపారు. చేసే పనులు గ్రామానికి చాలా ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. మాజీ జెడ్పీటీసీ కృష్ణంనాయుడు, సర్పంచ్ బొంగు తిరుపతిరావులు మాట్లాడుతూ పథకంలో ప్రతి కుటుంబం 100 రోజులు పని పొంది జీవన పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఎస్ఆర్‌పిలు దాసు, గోవింద్ మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్ (ఐఇసి) టీం ద్వారా గ్రామంలో ఉండే ఉపాధి శ్రామికులకు ఉపాధి హామీ పథకంలోని హక్కులు, సౌకర్యాలు, రాజీలేని అంశాలు పై పూర్తి అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్ణయించిన వేతన రేటు 307 రూపాయల గూర్చి,ఉపాధిలో కల్పిస్తున్న 94 రకాల పనుల గురించి వివరించారు. పథకంలోని పనులను చాటి చెప్పేందుకు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఇప్పటివరకు చేసిన పనులు ఇంకా భవిష్యత్ లో చేయవలసిన పనులు వివరాలను గ్రామ పటంవేసి పి ఆర్ ఏ మ్యాప్ ద్వారా ప్రజలకు వివరాలు వెల్లడించారు. గ్రామ సభ పెట్టి గ్రామసభలో ప్రజలతో ప్రత్యక్ష సంబాషణ జరిపి సందేహాలను నివృత్తి చేశారు ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు బలరాము విశ్వనాథంతోపాటు ఉపాధి శ్రామికులు, ఏపిఓ బాలకృష్ణ, ఈసి సోమేశ్వరరావు, సోషల్ ఆడిట్ సిబ్బంది శ్రీను, సురేష్, రమేశ్, ఎం ఎస్ మూర్తి, శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.

టీకాలతో ప్రాణాంతక వ్యాదుల నుండి రక్షణ

- నిర్దేశిత సమయానికి టీకాలు వేయాలి - డిఎంహెచ్ఓ డా.భాస్కరరావు

విశాలాంధ్ర-బెలగాం : నిర్దేశించిన సమయానికి పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వ్యాధినిరోధక టీకాలు వేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు స్పష్టం చేశారు. వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులకు టీకా కార్యక్రమం,సర్వలెన్స్ పై జిల్లా స్థాయి కార్యశాల (వర్క్ షాప్) శుక్రవారం స్థానిక ఎన్జీఓ హోంలో నిర్వహించారు. డబ్ల్యూహెచ్ఓ సర్వలెన్స్ అధికారి జాన్ జూడ్ జాషువా పవర ప్రజంటేషన్ ద్వారా ఇమ్యూనైజేషన్‌పై రీఓరియంటేషన్ కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ పోలియో, హెపటైటిస్, క్షయ, కోరింత దగ్గు, న్యూమోనియా, కంఠసర్పి, తట్టు, అతిసారం, డిఫ్తీరియ, ధనుర్వాతం మొదలగు ప్రాణాంతక వ్యాధులకు గురికాకుండా పిల్లలకు షెడ్యూల్ ప్రకారం టీకాలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఫీవర్ రాష్, ఎఎఫ్పి లతో ఎవరినైనా గుర్తిస్తే వారి నుండి నమూనాలు సేకరించి సెంట్రల్ ల్యాబ్ కు పంపించాలన్నారు. జిల్లాలో శత శాతం టీకాలు పూర్తి చేయడమే లక్ష్యంగా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిఐఓ దా. వై.విజయమోహన్, పీఓ ఆర్.బి.ఎస్.కె డాక్టర్ టి. జగన్మోహనరావు, ఎపిడిమియాలజిస్ట్ డా. కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : కళాశాలకు విశిష్ట సేవలందిస్తూ విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమమైన విద్యార్థులుగా విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ అందిస్తూ ఉత్తమ ప్రిన్సిపాల్‌గా జిల్లాలో ఆగష్టు 15వ తేదీన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చేతులమీదుగా జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకున్న సందర్భంగా చిన మేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సవరపు రమణకు చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది దుస్సాలువాతో ఘన సన్మానంచేసి అయనకు అభినందనలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు వి.వి.జి.మహారాణా, రాధాకృష్ణ, సంజయ్, సురేష్ సత్యవతి కార్యాలయ సిబ్బంది బొద్దాన గోవింద కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌ను జిల్లా చేయాలి లేదా పాత శ్రీకాకుళం జిల్లాలోనే ఉంచాలి

పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించిన పాలకొండ జిల్లా సాధన సమితి

విశాలాంధ్ర-పాలకొండ : పాలనాపరమైన సౌలభ్యానికి అందుబాటులో ఉన్న పాలకొండ రెవెన్యూ డివిజన్ ను జిల్లా చేయాలని కోరుతూ పాలకొండ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా శుక్రవారం స్థానిక పాలకొండ పోస్టల్ కార్యాలయం వద్ద ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జిల్లా సాధన సమితి పిలుపుమేరకు పలువురు పోస్ట్ కార్డులు వ్రాసి పోస్ట్ బాక్స్ లో వేశారుఈ కార్యక్రమం జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షులు కనపాక చౌదరినాయుడు ప్రారంభించగా కార్యదర్శి వందాన కూర్మారావు,సబ్బ నానాజీ ట్రెజరర్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ మాలకొండను జిల్లాగా ప్రకటించే వరకు ఉద్యమం ఆగదని ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వెల్లడించారు న్యాయపరమైనటువంటి హక్కుగా ప్రజల హక్కుల మేరకు ప్రభుత్వాలు పరిపాలన చేయాలని పాలకొండను తక్షణమే జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలోఉద్యోగులు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ కెవి రమణమూర్తి,అలాగే డాక్టర్ చిరంజీవి పాత్రో, ఆర్ఎంపీ డాక్టర్ త్రినాధరావు,కొట్నాన అప్పన్న,కోటేశ్వరరావు,సుంకర గురునాథరావు డాక్టర్ గణపతి అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

పెన్షన్‌ను పునరుద్ధరించండి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ప్రభుత్వం ప్రతినెల ఇస్తున్న వికలాంగురాలు పెన్షన్ను పునరుద్ధరించకపోతే చావే శరణ్యమని బాధిత మహిళ కన్నీరు మున్నిరవుతుంది. మండలం డోకి శిల వంచాయితీలో తేలు నాయుడు వలస గ్రామానికి చెందిన పాలమెట్ట రవణమ్మ కు గత ప్రభుత్వం వికలాంగులు పెన్షన్ జారీ చేసింది. అందుకు సంబంధించి కూటమి ప్రభుత్వం సదరం సర్టిఫికెట్లు చూపాలని మరోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించడం 60 శాతం పెర్సెంటివేదినే డాక్టర్ వేసి ఉన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ పెనసనను తొలగించి ఉన్నారు. నాకు పెన్షన్ ఆధారం తప్ప ఏ ఆధారం లేదు, నడవలేను, పని చెయ్యలేను, ఇప్పుడు నా పరిస్థితి ఏమిటి? ఎలా మందులు కొనుక్కోవాలి, మందులు కొనుక్కో దానికి తన వద్ద చిల్లిగవ్వ కూడా లేదని అంటుంది. నమ్మి ఓటు వేసినందుకు ఈ విధంగా వికలాంగురాలు అయిన తన పెన్షన్ తొలగించడం ఎంతవరకు భావ్యమని ప్రశ్నిస్తుంది ఇప్పటికైనా అధికారులు వాస్తవాలను తెలుసుకుని పెన్షన్ పునరుద్ధరించకపోతే తనకి చావేసారన్యమని తెగేసి చెబుతుంది.విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల నాయకులు రాము బాధిత మహిళతో మాట్లాడి ఓదార్చారు. ప్రభుత్వం దృష్టికి వాస్తవాలను తీసుకువెళ్లి పెన్షన్ పునరుద్ధరించేలా పోరాటం చేస్తానని భరోసా కల్పించారు.

మోద్దుల గూడెం గ్రామాన్ని ముంపులో చేర్చి నష్టపరిహారం ఇవ్వాలి

ఈక్రాఫ్ చేసి అన్నదాత సుఖీభవ ఇవ్వాలని కలెక్టర్‌ను కోరిన సిపిఎం బృందం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : 2008-2009 సంవత్సరంలో పోలవరం ముంపులో ఉన్నట్లు గుర్తించి మండలంలోని చాలా గ్రామాల ప్రజల భూములకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి 6 1/2 ఎకరాల మినహాయింపు భూములకు భూమికి భూమి పరిహారం చూపించకపోగా ప్రస్తుతం ప్రభుత్వం నుండి రైతులకు వచ్చే అన్నదాత సుఖీభవ, ఈ క్రాప్ వంటి కార్యక్రమాలు జరగకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సిపిఎం పార్టీ నాయకత్వం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలో భాగంగా శ్రీరామగిరి వెళ్లి వస్తున్న జిల్లా కలెక్టర్ ను తోటపల్లి గ్రామంలో గ్రామస్తులతో కలసి విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఎంపీటీసీ పూనేమ్ ప్రదీప్‌కుమార్, మాట్లాడుతూ ముంపు భూములుగా గుర్తించి ప్రభుత్వ నోటిఫికేషన్ ఇచ్చారే తప్ప భూమికి భూమి, పరిహారం ఇవ్వలేదని అటువంటప్పుడు ఈ క్రాప్ చేసి విత్తనాలు ఎరువులు అలానే అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులందరికీ వర్తింపచేయాలని,పండించిన పంటను కొనుగోలు చేయాలని కోరడం జరిగింది. దీనికి స్పందించిన కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులను ఇట్టి విషయమై సత్వరమే చర్యలు తీసుకొని బాధిత రైతులకు అన్నదాత సుఖీభవ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ క్రాప్ చేసి భూములు గల రైతులకు ఎరువులు విత్తనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మార్వోని ఆదేశించారు. దీనితో పాటుగా తోటపల్లి(మొద్దులగూడెం)గ్రామాన్ని మొదటి ముంపు జాబితాలో చేర్చాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చినబాబు,మండల నాయకులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, కుంజ. కన్నయ్య, సోడి. మల్లయ్య, ముల్లి ముత్తయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కురసాల కన్నబాబును పరామర్శించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-జీకే వీధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు తండ్రి కీర్తిశేషులు కురసాల సత్యనారాయణ కాలం చేసిన విషయం తెలుసుకొని మూడు రోజుల సంతాపన కార్యక్రమానికి హాజరైన ఆ కుటుంబానికి సానుభూతి తెలిపిన ఆయనకు ఆయన కుటుంబానికి మనోధైర్యం కల్పించిన,గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి వైయస్సార్ మండల నాయకులు జికె వీధి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, ఉపాధ్యక్షులు రిమల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, వైసిపి సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కంకిపాటి నారాయణ, చల్ల నరేష్ కాకినాడ తన స్వగృహమందు ఆయనని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు భంగం వాటిల్లకుండా వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలి

- వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి
- విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ అనుమతులు తప్పనిసరి.
- నిమజ్జన సమయంలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు

విశాలాంధ్ర-చింతపల్లి: ప్రజా శాంతికి భంగం వాటిల్లకుండా వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలు, స్థానిక ఏఎస్పి నవజ్యోతి మిశ్రా సూచనల మేరకు శుక్రవారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి సర్కిల్ పరిధిలో ఈనెల 27 నుంచి నిర్వహించు కునే వినాయక చవితి వేడుకలను దృష్టిలో ఉంచుకొని, శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈమేరకు ప్రజల సహకారంతో పాటు వినాయక మండపాలు ఏర్పాటుచేసే నిర్వాహకులు తమకు సహకరించా లన్నారు. ఈ సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రధానంగా మూడు అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం, మండపాల నిర్వహణ, విగ్రహాల నిమజ్జనం తదితర విషయాలను పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి వినాయక చవితి వేడుకలను ఆనందోత్సాహాల నడుమ ప్రశాంతంగా జరగడానికి అనుకూల వాతావరణాన్ని కల్పించ డానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు అందరూ అధికారులతో సహకరించి, వినాయక చవితి వేడుకలను సురక్షితంగా, ప్రజా శాంతికి భంగం కలగకుండా ప్రశాంతంగా జరుపుకోవడానికి సింగిల్ విండో సిస్టమ్ను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. చర్చిలు, మసీదులు, ఆసుపత్రు ల దగ్గర వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి లేదని, అలాగే వివాదాస్పద స్థలాలలో కూడా ఏర్పాటు చేయరాదని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సురక్షిత ప్రాంతాలలో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక మండపాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నిర్వాహకులు విధిగా అగ్నిమాపక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద ప్రజలకు, భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌండ్ సిస్టం ను ఏర్పాటు చేసుకోవా లని సూచించారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే అనుమతి ఉందన్నారు. నిర్వాహకులు కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలన్నారు. మండపాల దగ్గర అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా నిర్వాహకులలో ఒకరు తప్పనిసరిగా మండపం చెంత ఉండాలన్నారు. నిమజ్జన స్థలాలు, సమయాలను, ఎక్కడ నుండి ఎక్కడకు(రూట్ మ్యాప్)అనే విషయాలను ముందుగా తమకు తెలియపరచాలన్నారు. నిమజ్జన కార్యక్రమం జరుగు స్థలాలకు చిన్నపిల్లలను తీసుకెళ్లకూడదని సూచించారు. వినాయక చవితి వేడుకలలో అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్సులు, పేకాట తదితరాలు చేయరాదన్నారు. అదే విధంగా మండపాల వద్ద అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించే టప్పుడు పోలీస్ శాఖకు ఒక రోజు ముందుగా తెలియపరచాలని కోరారు. ఇదిలా ఉండగా వినాయకచవితి వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించు కోవడానికి స్వచ్ఛందంగా విరాళాలు తీసుకోవాలే తప్ప, రహదారి కి అడ్డంగా త్రాడును ఏర్పాటు చేసి బలవంతపు వసూళ్లు చేయరాదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అనుమతులు పొందిన తరువాత విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇతరులకు ఇబ్బందికరంగా లేని చోట మాత్రమే మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలు విధిగా తెలియపరచాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరరావు, అన్నవరం ఎస్సై వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పదవులు ముఖ్యం కాదు ప్రజా సంక్షేమమే ముఖ్యం

నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-పాడేరు : ప్రజా సమస్యలే అజెండాగా తీసుకొని ప్రజా సమస్యలు పరిష్కారం చేయడమే పరమవదిగా భావిస్తూ తన దృష్టిలో వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం చేసే దిశగా ప్రజలు తన మిత ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఒకటి రెండు రోజులు అటు ఇటు కావచ్చునప్పటికీ అధికారుల పాలిట యమపాసంగా తయారై వెంటాడి వేటాడి మరి ఆ సమస్యలు పరిష్కారం చేయడమే కాకుండా తన దృష్టికి తీసుకొని వచ్చిన వారికి సమాచారం ఇవ్వడం ఒక బాధ్యతగా తీసుకుని ముందుకు దూసుకుపోతున్నారు పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి. ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్య పరిష్కారం చేయడమే కాకుండా నిత్యం ఏదో ఒక మండలంలో అధికారులతో అధికార కార్యక్రమాలకు హాజరు కావడం, ఇటు పార్టీ కేడర్ నాయకులు కార్యకర్తలను కలుసుకుని వెళ్లడం వాళ్ల కష్ట సుఖాలు తెలుసుకోవడం, వాళ్లకు ఏ ఆపాద వచ్చిన ఆదుకోవడం ఇలా అందరి మనస్సులో సుస్థిర స్థానం సంపాదించు కొంటూ ముందుకు దూసుకు పోతున్నారు. జిల్లా స్థాయి, ఐటిడిఏ అధికారులు సైతం ఏకార్యక్రమాన్ని కైన ఈశ్వరమ్మ కు పిలువనిదే కార్యక్రమాలు చేయడం లేదంటే ఆమె కు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థం చేసుకోవాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కూడా పాడేరు అరకు రెండు నియోజక వర్గాల్లో వైసిపి ఎమ్మెల్యే లు గెలుపొంది ఉన్న అధికార కార్యక్రమాలకు వాళ్ళకు అధికార్లు పిలిచిన అంతగా రాకపోవడం వాళ్ళ ఈశ్వరమ్మ అంత తానై ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసే కార్యక్రమలు కావచ్చు, లేక ప్రచారాలు కావచ్చు, లేక ప్రారంభోత్సవాలు కావచ్చు ఇలా చెప్పుకొంటూ పోతే అనేకం ఉన్నమాట నిజమే కాని ఎమ్మెల్యే లు కనబడిన పరిస్థితి లేనేలేదు. అదిపక్కన పెట్టితే తెదేపాలో మరో 2 వర్గాల వారు కూడా ఎవరి దారి వారిదే అనట్లు వ్యవహరిస్తూ తమదైన శైలిని ప్రదర్శిస్తూ వెళు న్నారు. కాని నియోజక వర్గంలో కార్యకర్తలు అభిమానులు నాయకులు నిక్షిప్తంగా గమనిస్తూ ఇదివరకు జరిగినా సంస్థ గత ఎన్నికల్లో పోటా పోటీలో కూడా ఈశ్వరమ్మ బల పరచిన అభ్యర్థులకే మండల పార్టీ ప్రెసిడెంట్ పదవులు కట్టబెట్టానిచారు. అంటే ఈశ్వరమ్మ కు నియోజక వర్గంలో ఎంత పట్టు ఉందో అర్థం చేసుకోవాలి. పదవులు కోసం కాదు ప్రజా సంక్షేమం కోసం పాటు పడే వారికే పట్టం ప్రజలు పట్టం కడతారని ఈశ్వరమ్మ బల పరీక్షలో నెగ్గిన తీరు నిరూపితం చేసింది అన్నమాట..! పాడేరు నియోజకవర్గంలో మొదటి నుండి నేట వరకు అలుపు లేకుండా ప్రతి గ్రామాన్ని వెళ్తూ ప్రతి సమస్య తెలుసుకొంటూ అక్కడున్న నాయకులను కార్యకర్తలను ఒక్కటిగా చేసి పార్టీ బలోపేతం చేయడంలో తనకు తానే సాటి తనకు ఎవరు సాటి రారు అని చెప్పక తప్పదు. అన్ని వర్గాల వారికి అన్ని పదవులు ఇచ్చే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి అన్ని వర్గాల వారికి న్యాయం చేయడంలో ఆమె గొప్పతనమని పలువురు కార్యకర్తలు మేధావి వర్గాలు ఉద్యోగ ఉపాధ్యాయ మేధవులు చెప్పుకోవడమే నిదర్శనం.

అన్ని గ్రామాలకు అన్నిరకాల నిత్యవసరాలు తక్షణమే పంపిణీ చేయాలి

- మండలం శబరిబెల్టు గ్రామాలకు విద్యుత్ ప్రత్యామ్నాయాన్ని చూపాలి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి.కిరణ్

విశాలాంధ్ర-చింతూరు : గత ఐదు రోజుల నుండి చింతూరు డివిజన్ 4 మండలాల్లో వరదల వలన రహదారులు బంద్ అయి అనేక గ్రామాల ప్రజలు నిత్యవసరాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రహదారులు బంద్ అయినా అన్ని గ్రామాలకు నిత్యవసరాలు పంపిణీ చేయాలని, చిన్న పాటి వరదలకె కూనవరం మండలంలోని శబరి పరివాహక గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నదని తక్షణమే దానికి ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి.కిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం చింతూరు పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి వరద ప్రభావంతో వి ఆర్ పురం,కూనవరం, చింతూరు, ఎట్టపాక మండలాల్లో అనేక గ్రామాలు రాకపోకలు బంద్ అయి నిత్యవసరాలకు ఇబ్బంది పడుతున్నారని, ముంపు ప్రాంతాల్లో జిల్లా అధికారులు పర్యటిస్తున్న సందర్భంగా ప్రతి కుటుంబానికి 16రకాల నిత్యవసరాలు, కొవ్వొత్తులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైన చోట మరో బోట్లు ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వరదల సమయంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ రహదారులు వేయాలని గతం నుండి సూచించినప్పటికీ అధికారులు ప్రభుత్వం స్పందించడం లేదని ఇప్పటికైనా ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. చిన్నపాటి వరదలకే కూనవరం మండలంలో కొన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నదని గతం నుండి అక్కడ ప్రజలు కోరుతున్న ప్పటికీ అధికారుల చలనం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయ విద్యుత్తు లైన్లు ఏర్పాటుచేసి విద్యుత్ అంతరాయాన్ని అధిగమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్ మండల నాయకులు పొడియం లక్ష్మణ్, కారం నాగేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు పెన్షన్లు తీయడం సరికాదు

మండిపడ్డ వైఎస్ఆర్సిపి అగ్రనేతలు

విశాలాంధ్ర-పాలకొండ : దివ్యాంగులు పెన్షన్లు కూటమి ప్రభుత్వం తొలగించడం సరికాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ స్వగృహంలో విక్రాంత్ తో పాటు మాజీ ఎమ్మెల్యేలు కంబాల జోగులు విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ సుమారు లక్ష దాటి దివ్యాంగుల పెన్షన్లు అనర్హుల పేరుతో తొలగించడం సరికాదని మండిపడ్డారు గతంలో అర్హులైన ప్రతి ఒక్కరికి వైయస్సార్ సామాజిక పింఛన్లు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు సూపర్ సిక్స్ అమలు చేయలేక ఆపసోపాలు పడుతున్నారని అందులో భాగంగానే అర్హులైన దివ్యాంగులు పెన్షన్లు తీసివేయడం మంచి పద్ధతి కాదు అని దుయ్యబట్టారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇంత వరకు కూడా ఏ ఒక్క పింఛన్ కూడా ఇవ్వలేదని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు,మా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ప్రజల అభివృద్ధి కోసం ప్రజల ఆర్థిక పరిపుష్టి కోసం అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇప్పటికే కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారని హెచ్చరించారు ఈ సమావేశంలో ధమలపాటి వెంకటరమణవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలమల మన్మధరావు కౌన్సిలర్ దుప్పాడ పాపినాయుడు పాలవలస ధవలేశ్వరావు కడగల వెంకటరమణ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మత్స్య లింగంను కలిసిన అరకులోయ ఫారెస్ట్ రేంజ్ అధికారి

విశాలాంధ్ర-అరకులోయ : అరకులోయ శాసనసభ్యులు రేగం మత్స్యలింగంను అరకులోయ అటవీ శాఖ రేంజ్ అధికారి కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం అరకలోయ పట్టణంలోని ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం క్యాంపు కార్యాలయానికి చేరుకున్న ఆయన ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా అరకులోయ రేంజ్ పరిధిలో అటవీశాఖ ద్వారా భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను రేంజ్ అధికారి కోటేశ్వరరావు రేగం మత్స్యలింగంకు వివరించారు. దీంతో ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అటవీ శాఖ అభివృద్ధికి తన పరిధిలో ఎనలేని కృషి జరుపుతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటసీమ ఫారెస్ట్ సెక్షన్ అధికారి నోగెలి అప్పన్న, అరమ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పాచి పెంట ఉద్దంగి, తదితరులు పాల్గొన్నారు.

హైవే కాంట్రాక్ట్ నిర్లక్ష్యం వల్ల బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ డిమాండ్

విశాలాంధ్ర-జి.మాడుగుల : నేషనల్ హైవే ఎన్హెచ్-516ఈ నిర్మాణంలో ఉన్న జి మాడుగుల మండలం కే.కోడపల్లి గ్రామం సమీపంలో నిర్మాణంలో ఉన్న కల్వర్ట్ గోతిలో ఇటీవలే కురుస్తున్న బారి వర్షాలకు నీరు నిండడంతో అదే గ్రామానికి చెందిన పలాసి సోమేష్ 22 సంవత్సరాలు అనే యువకుడు ప్రమాద వసత్తు గోతిలో జారిపడి మరణించారు,బిబిహైవే కాంట్రాక్ట్ నిర్లక్ష్యం వల్ల చాలా ప్రాణాలు కోల్పోయాయి, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి హైవే కాంట్రాక్ట్ మరియు అధికారులు నిర్లక్ష్యం వలన గిరిజన ప్రాంత ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. హైవే కాంట్రాక్ట్ మరియు అధికారులు నిర్లక్ష్యం వలన ప్రాణాలు కోల్పోయిన పలాసి సోమేశ్ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేసియా చెల్లించి వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని. అలాగే మరణానికి కారకులైన కాంట్రాక్టు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అంతేగాక ఇప్పటికీ హైవే రోడ్డు పనులు వలన భూములు నష్టపోయిన రైతులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో నష్ట పరిహారం ఇవ్వటం లేదు ఇప్పటికైనా పై అధికారులు దృష్టి పెట్టి భూములు కోల్పోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

వినియక చవితి చందాలు రోడ్డుపై అడగరాదు

ఎస్సై అప్పలసూరి

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని వినాయక చవితి సందర్భంగా గ్రామం లోని ప్రజలు ముఖ్యంగా పిల్లలు రోడ్డుకి అడ్డంగా తాడుని పెట్టి వినాయక చవితి పండగ పేరున చందాలు అడుగుతున్నారని వాటి వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని ఇటువంటి రోడ్డు మీద చెయ్యకూడదని జీకే వీధి ఎస్సై అప్పలసూరి అన్నారు. ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే పై ఇటువంటి పండగ పేరున సందాలు వసూలు చేయకూడదని వేగంగా వస్తున్న వాహనాలను అదుపు చేయలేకపోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు. అలా చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పండగ పేరున సందాలు వసూళు చెయ్యకూడదని ఆయన హెచ్చరించారు.

జవహర్ నవోదయకు నలుగురు విద్యార్థులు ఎంపిక

తిరుమల సాయి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని పెద మేరంగి కూడలి సమీపంలో గల తిరుమల సాయి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నలుగురు మూడవ జాబితాలో 8వ తరగతికి జవహర్ నవోదయకు ఏ జాహ్నవి, బి.స్వర్ణ, కే రమ్యశ్రీ బడే శ్రావణి ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు ఇప్పటివరకు ఈ ఏడాది తమ పాఠశాల నుండి 6, 8 తరగతులకు జవహర్ నవోదయ కు 16 మంది ఎంపికైనట్లు ఆమె చెప్పారు తిరుమల సాయి హైస్కూల్ ఏర్పాటుచేసిన నాటి నుండి నేటి వరకు తమ పాఠశాల నుండి 141 మంది విద్యార్థులు జవహర్ నవోదయకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు జవహర్ నవోదయకు ఎంపికైన విద్యార్థులకు ఆ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ రౌతు వెంకటరమణ ప్రధానోపాధ్యాయులు సత్తి వాడ శంకరరావు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు.

విధులకు డుమ్మాకొడితే సహించేది లేదు

విశాలాంధ్ర-అడ్డతీగల : అడ్డతీగల మండలం వేటమామిడి సచివాలయంను ఎమ్మెల్యే శిరీషదేవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరును పరిశీలించారు. విధులకు సక్రమంగా హాజరు కాకుండా, నిర్లక్ష్యంగా ఉన్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పాఠశాలల్లో నాడు నేడు పనులను పరిశీలించారు. గత ప్రభుత్వంలో జరిగిన ఈ పనుల్లో కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని దర్యాప్తు చేస్తామన్నారు.

నేడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎరువులపై అవగాహన

విశాలాంధ్ర-పాచిపెంట : ఆగస్టు నేడు స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో పాచిపెంట మండలం నీలంవలస గ్రామంలో మహిళలకు, రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించడం జరిగిందని నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ పాచిపెంట వేణుగోపాల్ రావు తెలిపారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఎలా పొందాలనేది మరియు సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటలను వాడకం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని రైతులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. అనంతరం కిచెన్ గార్డెనింగ్, పెరటి తోటల పెంపకం గురించిన అవగాహన కల్పించి, స్థలాల్లో నాటుకునేందుకు ఉచితంగా విత్తనాలు-బెండ, బీర, అనప, ముల్లంగి, చిక్కుడు మొదలైన విత్తనాలను రైతులకు ఉచితంగా "నీడ్" స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని సంస్థ డైరెక్టర్ వేణుగోపాల్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాచిపెంట సాలూరు మక్కువ మండలాల్లో గల రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించి విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 110 మంది గిరిజన రైతులకు నేరుగా విత్తనాల అందజేయడం జరిగిందని డైరెక్టర్ వేణుగోపాలరావు తెలిపారు .ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు మహేష్ మోహన్ రామకృష్ణ వసంత పాల్గొన్నారు. పాచిపెంట, సాలూరు, మక్కువ మండలాలలో రైతులకు సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కల్పిస్తున్నామని "నీడ్" డైరెక్టర్ పి.వేణుగోపాలరావు తెలిపారు.

పలువురు సిబ్బంది నుంచి రికవరీకి ఆదేశాలు

ఏపీవో పనితీరుపై పిడి రామచంద్రరావు తీవ్ర అసంతృప్తి

విశాలాంధ్ర-గరుగుబిల్లి : గ్రామపంచాయతీల్లో చేపట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో లోపాలను గుర్తించేందుకే సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని పార్వతిపురం మన్యం జిల్లా డుమా ప్రాజెక్టు డైరెక్టర్ కె రామచంద్రరావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో శుక్రవారం గ్రామ పంచా యతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు చేపట్టిన అనంతరం ప్రజావేదికను నిర్వహిం చారు.ఈప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్రరావు మాట్లాడారు. ఆయా గ్రామ పంచాయతీల్లో గుర్తించిన లోపాలను తక్షణమే సరి చేసుకోవాలని లేని యెడల సంబంధిత ఉపాధి హామీ పథకం అధికారులపై చర్యలు తప్ప వని ఈసందర్భంగా హెచ్చరించారు. పలు గ్రామ పంచాయతీల్లో వేతన దారులకు పనులు కల్పించక పోవడంతో నిరుద్యోగ భృతి చెల్లించేం దుకు సంబంధిత ఉపాధి హామీ పథకం సిబ్బంది నుండి రికవరీ నిమిత్తం ఆదేశించారు. పలు గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పనులు జరిగే ప్రదేశంలో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పట్ల ఉపాధి హామీ పథకం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.20 రోజుల్లో పనులు జరిగే ప్రదేశాల్లో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని లేనియెడల సంబంధిత ఉపాధి హామీ పథకం సిబ్బందిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో పలు గ్రామాల్లో చేపట్టిన పలు పనులకు సంబంధించి కొలత ల్లో తేడాలు ఉండడంతో సాంకేతిక సహాయకులపై పిడి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ ఎం గౌరీనాథ్ పని తీరుపై పిడి రామచంద్రరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈసమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీడి గుంట్రేడ్డి శ్రీహరిరావు, ఎంపీడీవో జి పైడితల్లి, ఉపాధి హామీ పథకం ఈసిడి తేజేశ్వరరావు, మండల ఉపాధి పథకం ఏపీవో మండల గౌరీనాథ్, సామాజిక తనిఖీలు విభాగం ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపునాయు డు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలి

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

ప్రతి డియర్ డిపోకు ధరల పట్టిక ఉండాలి : తహసిల్దార్ త్రివేణి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే గ్యాస్ తో పాటు ఇతర సరుకులు విగ్రహించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల తాసిల్దార్ త్రివేణి అన్నారు. మండలంలోని కించుమండ గ్యాస్ గోడౌన్, దుంబ్రిగుడ గ్యాస్ గోడౌన్, డి ఆర్ డిపో, అరకు సంత బయలు డిఆర్ డిపోలను శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిసిసి ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న గ్యాస్ లను ప్రభుత్వం నిర్ణయించిన 877 రూపాయలకు మాత్రమే విక్రయించాలని చెప్పారు. డియర్ డిపోల ద్వారా రేషన్ లబ్ధిదారులకు అందిస్తున్న నిత్యవసర సరుకులు కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించాలని చెప్పారు. ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులతో పాటు గ్యాస్ కూడా అధిక ధరలకు విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు అందిస్తున్న నిత్యవసర సరుకులు, కోట బియ్యం సరైన సమయానికి అందించకుండా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. జీసీసీ ద్వారా విద్యార్థులకు అందించాల్సిన సరుకులను సమయానికి అందించాలని డీలర్లకు ఆమె సూచించారు. ప్రతి డి ఆర్ డిపోలో విక్రయాల ధరల పట్టికలు కచ్చితంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను విజయవంతం చేయాలి

అన్ని శాఖల అధికారులు హాజరుకావాలి : ఎంపిడిఓ సీతామహాలక్ష్మీ

విశాలాంధ్ర-చింతపల్లి: "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను విజయవంతం చేయాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సిహెచ్ సీతామహాలక్ష్మి అన్నారు. ఈ మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమం ప్రతి నెల 3వ శనివారం జరుగు తున్న విషయం తెలిసిందే నన్నారు.కాగా 3వ శని వారం జరగాల్సిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అనివార్య కారణాల వలన 4వ శనివారం నకు వాయిదా పడిందన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 23న తలపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చింతపల్లి మండల పరిషత్ కార్యాలయం నుంచి ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభ మవుతుందని, ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించ నున్నట్లు తెలిపారు .ఈ కార్య క్రమము నకు చింతపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు అనూష దేవి, జడ్పిటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీటిసిలు, సర్పంచులు హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు. కూటమి నాయకులు, చింతపల్లి మండల స్థాయి అధికారులతోపాటు గ్రామస్తులు కార్యక్రమానికి హాజరై, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

శాకాంబరీ దేవిగా మారెమ్మతల్లి

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు గ్రామ దేవత పలు రాష్ట్రాల భక్తుల ఆరాధ దైవం శ్రీమారెమ్మ అమ్మవారి శ్రావణ ఐదవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి కూరగాయలతో శాకంబరి దేవిగా వెలిశారు. పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక పూజలను అర్చకులు దామోదరం నిర్వహించారు. అలాగే గ్రామంలో ఉన్న మహిళలతో ఆలయంలో కుంకుమ పూజలను చేపట్టారు. పూజల్లో పాల్గన్న భక్తులకు పూజా సామాగ్రిని ఆలయ కమిటీ సభ్యులు ఉచితంగా అందజేశారు. గ్రామంలో ఉన్న పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దశాబ్దాల కల నెరవేర్చిన మంత్రి సంధ్యారాణికి ప్రెస్ క్లబ్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పాచిపెంట : ఎన్నో ఏళ్లుగా జీతం లేని విలేకరులుగా కొనసాగుతూ ఇల్లు స్థలాల కోసం తిరిగిన పాచిపెంట పాత్రికేయులకు దశాబ్దాలుగా ఇళ్ల స్థలాలు, ఇళ్ళు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న నిరీక్షణ కు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెరదించారు. శుక్రవారం నాడు ఒక్కొక్క పత్రికా విలేఖరికి ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక తాసిల్దారు డి రవి 3 సెంట్లు చొప్పున ఒక్కొక్క విలేఖరుకు కేటాయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం వారికి న్యాయం చేయాలనే దిశగా ఇళ్ల స్థలాలతోపాటు ఇల్లుకూడా మంజూరు చేస్తామని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన స్థలాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లును నిర్మించుకొని మంచి జీవనం సాగించాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాచిపెంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లి గోవిందరావు, జిల్లా ఏ పి యు డబ్ల్యూ జే కార్యదర్శి పాచిపెంట ఉమామహేశ్వరావు,కార్యదర్శి వై గౌరీశ్వరరావు, ఉపాధ్యక్షులు వెంకట రమణ,ఈనాడు విలేకరి గ్రంధి వెంకట రాజు, సభ్యులు ఏ రమేష్, పడాల వెంకటరమణ, ఎస్ ఆర్ టి పి ప్రసాద్ రాజు, లావేటి ఈశ్వరరావు, జి సుగుణాకర్ రావు,ఎడ్ల మహేశ్వరరావు,బూర పైడిరాజు లు కలసి మంత్రి సంధ్యారాణికి అభినందనలు తెలిపారు. స్థలాలుతో పాటు ఇళ్ళు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినందుకు గాను కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లా పోలీస్ నేర సమీక్షా సమావేశం నిర్వహణ

- గణేష్ ఉత్సవాలకు ఆన్లైన్ ద్వారా తప్పనిసరిగా అనుమతి పొందాలి
- జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర–పార్వతీపురం : మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ అధికారులతో పోలీస్ కాన్ఫరెన్సు హాల్ నందు నెలవారి నేర సమీక్ష సమావేశంను శుక్రవారం నాడు నిర్వహించారు. గణేష్ ఉత్సవాలకు ఆన్లైన్ ద్వారా తప్పనిసరిగా అనుమతి పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యలు, గ్రేవ్ మరుయు నాన్ గ్రేవ్ కేసులు పురోగతి, ఎస్సీ ,ఎస్టీ కేసులు, ప్రయారిటి పిటీకేసుల స్థితిగతులు, ఎన్ డి పి ఎస్ కేసులు, మిస్సింగ్ కేసులు, సైబర్ నేరాలు, నాన్ బైలబుల్ వారెంట్లు, మరియు ఇతర కేసులు మొదలగు విషయాలపై జిల్లా పోలీస్ అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించి తగిన సూచనలు, సలహాలు, మెలకువలను తెలియజేసారు.పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా సిసిటిఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్ పెండింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి గస్తీ సమయంలో వాహన తనిఖీలు చెయ్యాలన్నారు. కొత్త నేరచట్టాల్లో పెట్టిన కేసులుపై కోర్టులో త్వరితగతిన అభి యోగపత్రాలు సమర్పించాలన్నారు. 60 రోజులు, 90రోజుల్లో వేయాల్సిన చార్జి సీట్లను కోర్టులో దాఖలా పరచాలని ఆదేశించారు. ఈఎఫ్ఐఆర్‌ను ఎఫ్ఐఆర్ గా నమోదు చేయాలన్నారు.ఈఎఫ్ ఐ ఆర్ ప్రాధాన్యతను, దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. 7 సంపత్సరాలు పైబడిన శిక్ష కలిగిన బిఎన్ఎస్ఎస్ యాక్టులోగల కేసులలో క్రైమ్ సీన్ విజిట్ నిమిత్తం ఆర్ ఎఫ్ ఎస్ ఎన్ ఎల్ నుంచి వచ్చే విధంగా చేసి వారి సహాయాన్ని పొందాలని తెలియజేసారు. క్లూస్ టీమ్ ని పిలిపించి వారిని కూడా క్రైమ్ జరిగినప్పుడు విజిట్ చేయించాలన్నారు అందరూ ఎస్ఐలు కంప్యూటర్‌లో పరిజ్ఞానం కలిగి ఉండాలని, కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. ఈఎఫ్ఐఆర్, జీరో ఎఫ్ ఐ ఆర్ ప్రతి పోలీస్ స్టేషన్లో ఇంప్లిమెంటేషన్ చేయాలన్నారు.సెక్షన్ 111 బి ఎన్ ఎస్ ఎస్ యాక్టు ప్రకారం ఆర్గనైజడ్ క్రైమ్‌కు సంబంధించి అధిక మొత్తంలో సొమ్మును ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి పంపించడం దీన్నే హవాలా అంటారు. మరియు వెహికల్ దొంగతనం హ్యూమన్ ట్రాఫికింగ్ సంబంధించిన నేరాలు ఈ సెక్షన్ కింద వస్తాయని, లా అండ్ ఆర్డర్ కంట్రోల్లో ఉండాలంటే వీటిపై దృష్టిసారించాలని తెలియజేశారు. పోలీస్ అందరూ బేసిక్ పోలీసింగ్ కలిగి ఉండాలని తెలియజేశారు. ఇనిస్టిగేషన్, క్రైమ్ లా అండ్ ఆర్డర్ పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు విశేష ప్రతిభ కనపరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి చేతులమీదగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈనేర సమీక్ష సమావేశంలో పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురాన, ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బి సిఐ రంగనాథం, డి.సి.ఆర్.బి. సిఐ ఆదాం, సోషల్ మీడియా, సైబర్ సెల్ సిఐ శ్రీనివాసరావు, సిసిఎస్ సిఐ అప్పారావు, ఏఆర్ ఆర్ఐలు రాంబాబు, నాయుడు, జిల్లా సిఐలు, ఎస్ఐలు, జిఆర్పి ఎస్సైలు, ఎక్సైజ్ సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుదాం

ఈగల్ బృందం, సీఐ వినోద్‌బాబు, ఎస్ఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర–చింతపల్లి : గంజాయి సాగు చేస్తున్నామన్న అపకీర్తి నుంచి అల్లూరి జిల్లాను డ్రగ్స్ రహిత ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడంలో యువత ముఖ్య భూమిక పోషించాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు, ఎస్సై వి వెంకటేశ్వరరావు లు అన్నారు. మండలంలోని అంతర్ల గ్రామం వద్ద ఉన్న ఐటిఐ కళాశాలలో ఈగల్ బృందంతో కలిసి వారు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల (డ్రగ్స్) నుంచి, మన రాష్ట్రంలో గంజాయి నిర్మూలన కొరకు చేస్తున్న కార్యక్రమాల గురించి డ్రగ్స్‌కు బానిసలు కావడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి మరియు ఆర్థికపరమైన, విద్యాపరమైన, సామాజికపరమైన సమస్యల గురించి, ఎన్ డి పి ఎస్ చట్టం గురించి అదే విధంగా డ్రగ్స్ కేసులో దొరికితే విధించే శిక్షలు , జరిమానాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా అల్లూరి నడిచిన ఈ జిల్లాను ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దే విధంగా నడుచుకోవాలని, గంజాయి పంట పండిస్తున్నామన్న అపకీర్తి లేకుండా చేయడం మనందరి బాధ్యత అని, డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటుకై " ప్రతిజ్ఞ" చేయించారు.1972 ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ గురించి, 8977781972 వాట్సాప్ నంబర్ గురించి చెప్పడం జరిగింది. పాఠశాల మరియు కళాశాలలు, ఆశ్రమ వసతి గృహాల వద్ద ఈగల్ క్లబ్స్ యొక్క ఏర్పాటు గురించి వాటి కార్యాచరణ గురించి విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ కేసులో దొరికిన నేరస్తులను శిక్షించడమే కాకుండా వారి ఆస్తులను జప్తు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా వివరించారు.

వినాయక చవితి నియమాలు పాటించాలి : ఎస్సై సంతోష్ కుమార్

విశాలాంధ్ర–వి.ఆర్.పురం : జిల్లా పోలీస్ విభాగం వారు ఆదేశాల ప్రకారం శుక్రవారం ఎస్ఐ సంతోష్ కుమార్ మండల ప్రజలకు ముఖ్యంగా వినాయక చవితి నియమాలు, సూచనలు ఇవ్వబడ్డాయని తప్పనిసరిగా నియమ నిబంధనలను పాటించవలసిందిగా విజ్ఞప్తి చేసినారు.

1. 23.08.2025 సాయంత్రం 8 గంటలలోపు వినాయక విగ్రహాల ఆన్‌లైన్ నమోదు పూర్తిచేయాలి.
2 27.08.2025 మధ్యాహ్నం 11 గంటలలోపు విగ్రహ ప్రతిష్టాపన పూర్తిచేయాలి.
3. పెద్ద విగ్రహాలను ప్రతిష్టించరాదు.
4. పర్యావరణ హితం దృష్ట్యా రంగులు, రసాయనాలు కలిగిన విగ్రహాలను వాడరాదు.
5. పూజా మంటపాల వద్ద డీజేలు, పెద్ద మైకులు వాడరాదు.
6. రాత్రి 10 గంటల తర్వాత మైకులు వాడరాదు.
7. నిత్య పూజలు శాంతియుతంగా నిర్వహించాలి.
8. ఊరేగింపులు పోలీసులు అనుమతితో మాత్రమే నిర్వహించాలి.
9. మద్యం, జూదం, ఇతర అనైతిక కార్యకలాపాలు పూజా మండపాల వద్ద నిషేధం.
10. ఆవు దూడలు, పశువుల వధకు తావివ్వకూడదు.
11 పండుగల్లో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలి.
12. శాంతి భద్రతల కోసం కమిటీ సభ్యులు సహకరించాలి.
13. సామాజిక మాధ్యమాల్లో అసభ్య, రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూడదు.
14 తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఏర్పాటు చేయాలి.
15 పూజా మండపాల వద్ద అగ్నిమాపక ఏర్పాట్లు ఉండాలి.
16 అనుమతి లేని ఊరేగింపులు నిషేధం.
17. ఆరాధన, ఊరేగింపులు శాంతియుతంగా నిర్వహించాలి.
18. వాహనాలు, ర్యాలీలు పోలీసుల అనుమతితో మాత్రమే చేయాలి.
19. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటారు.
20 విగ్రహాల నిమజ్జనం కోసం పోలీసుల సహకారం పొందాలి.

నిమజ్జనం సమయంలో శాంతి భద్రతలకై సహకరించాలి.ఏవైనా సమస్యలు ఉంటే వి ఆర్ పూరం పోలీస్ స్టేషన్ ఈ నంబర్ 9490617851 సంప్రదించాలని పత్రిక ప్రకటనలో ఎస్ఐ సంతోష్ కుమార్ తెలియజేశారు.